ప్రకాశం జిల్లా తేది:*28.10.2024*

**రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ను సమర్థవంతంగా అమలు చెయ్యాలని అధికారులను ఆదేశించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు**

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు ప్రజలు, వాహనదారులు అందరూ సహకరించాలి.**

**రోడ్డు ప్రమాదాల నివారణకు తరచూ డ్రంకన్ & డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి**

**ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్ ను నియంత్రించాలని ఆదేశాలు.**

ఒంగోలు పట్టణంలో ట్రాఫిక్‌ను సులభతరం చేసి, రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ గారు సోమవారం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి, పలు సూచనలు తెలియచేసారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ నిత్యం ఎండలో నిలబడి దుమ్ము, ధూళి లెక్కచేయకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎండ తీవ్రతలో కూడా తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, అత్యవసర కార్యకలాపాలు సాఫీగా సాగుటకు ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ట్రాఫిక్ సంబంధించిన కేసు వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్స్ లో నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారిని అవగాహన చేయించడంపై దృష్టి పెట్టాలని, స్కూల్ జోన్లు, హాస్పిటల్ జోన్లలో వాహనాలు వేగం తగ్గించడం, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం వంటి రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, వాహనాలను తనిఖీ చేయాలని, డ్రంకన్ & డ్రైవ్ నిర్వహించాలని, రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేసే ఆకతాయిలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కూడా నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్ ను నియంత్రించాలని జిల్లా ఎస్పీ గారు ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి మెరుగైన సేవలందించాలని సూచించారు. బాగా విధులు నిర్వహించిన సిబ్బందికి రివార్డ్స్ ప్రకటించారు. వాహనదారులు సిగ్నల్ వద్ద సహనం వహించి గ్రీన్ సిగ్నల్ ఉన్నప్పుడు మాత్రమే రోడ్డును దాటాలన్నారు. సిగ్నల్ జంప్ చేసి వేరే పక్క గ్రీన్ సిగ్నల్ ఉన్నవారికి ఇబ్బంది కలిగించకుండా బాధ్యతాయుతంగా ఉంటూ, సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, నజీర్ బాషా, శ్రీనివాసరావు, మాల్యాద్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




